07 T

# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2021 - 2022

## ప్రథమ భాష - తెలుగు

## పార్టు - ఎ & బి

తరగతి : 7 ] (గరిష్ఠమార్కులు : 80) [ సమయం : 2.45 ని॥లు

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నపత్రంలో (పార్ట్ ఎ , బి) రెండు విభాగాలుంటాయి.
2. పరీక్ష ప్రారంభంలోనే పార్ట్ - ఎ తో పాటు పార్ట్ - బి పేపరు కూడా ఇవ్వబడుతుంది.
3. ప్రశ్నపత్రము (పార్ట్ ఎ & బి) చదువుకోవడానికి 15ని.లు జవాబులు రాయడానికి 2.30ని సమయం ఉంటుంది.
4. పార్ట్-ఎ లోని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి. పార్ట్-బి లో ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్న పత్రంలోనే రాయాలి.
5. పార్టు - ఎ లో రెండు సెక్షన్లు ఉంటాయి.
6. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.
7. సమాధానాలు స్పష్టంగా రాయాలి.

మార్కులు : 60 ] **పార్ట్ - ఎ** [ సమయం : 2 గం॥లు

**I. అవగాహన - ప్రతిస్పందన : (24 మార్కులు)**

1. ఈ కింది గేయాన్ని చదివి భావం రాయండి. 1X8=8 మా ॥

నా గుండె గవాక్షాల్లోనే కాదు
మూసిన నా కనురెప్పలపై కూడా
అక్షరాలు కవాతు చేస్తుంటాయ్
నిరంతరం నిద్రాభంగం చేస్తుంటాయ్
కలలు రాలని రాత్రి
అక్షరాలంటని తావు
నా కంటికి, ఒంటికి లేవుగా ......

(లేదా)

[ Turn Over

ముద్దుల ప్రేళ్ళతోడ మొరవంక యుంగరాల
నిద్దపుం జేతుల పైడి బొద్దుల తోడ
అద్దపుం జెక్కుల తోడ అప్ప లప్ప లని సంత
గద్దించి యశోదమేను కౌగలించు శిశువూ

**ఈ కింది పరిచిత గద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4×1=4 మా ||**

ఆ కాలంలో శోభావతిలో దొంగతనాలు, అవినీతి, స్పర్ధలు పెచ్చుమీరి ఉన్నాయి. శోభావతి రాజయిన చంఢీదత్తుడు ఎంత ప్రయత్నించినా వాటిని అదుపులో పెట్టలేక పోయాడు. ఈ సమయంలో కంబళి మహత్తు గురించి అందరికీ తెలియడంతో, దురాశాపరులు, బిచ్చగాడి కోసం వెతక సాగారు. అలాంటి అదృశ్యకరణితో దొంగతనాలు చేయవచ్చు. యధేచ్ఛగా అవినీతి కొనసాగించవచ్చు. పట్టుబడ కుండా ప్రత్యర్థులను దెబ్బతీయవచ్చని వారి ఆలోచన.

**ప్రశ్నలు:**

2. శోభావతి నగరానికి రాజు ఎవరు?
3. ఎవరు బిచ్చగాడి కోసం వెతుకుతున్నారు?
4. శోభావతి నగరంలో ఏవి పెచ్చుమీరి ఉన్నాయి?
5. పై పేరాను చదివి ఒక ప్రశ్న తయారుచేయండి.

**కింది అపరిచిత గద్యాన్ని చదివి ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4×1=4 మా ||**

జానపద కళల్లో ఎంతో ప్రాచుర్యం పొందినది బుర్రకథ. తరతరాలుగా ప్రజా చైతన్యంలో ఈ కళారూపం కీలక పాత్ర పోషించింది. ఇందులో ఒకరు కథ చెబుతుంటే వారికి చెరో పక్కా ఇద్దరూ వంత పాడుతూ ఉంటారు. కథ చెప్పేవారిని "కథకుడు" అని ఆయనకు రెండు పక్కలా నిలబడి గొంతు కలిపే వాళ్ళను "వంతలు" అని అంటారు. కథకుడు తంబూరా వాయిస్తాడు. కాబట్టి కథకు బుర్రకథ అని పేరు వచ్చింది.

**ప్రశ్నలు:**

6. జానపద కళల్లో ప్రాచుర్యం పొందిన కళ ఏది?
7. కథ చెప్పేవారిని ఏమంటారు?
8. కథకుడు ఏమి వాయిస్తాడు?
9. పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

[ Contd... 3rd

**ఈ కింది పరిచిత గేయాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4×1=4 మా ॥**

అమ్మ ముద్దులో
అక్షరాల ముద్దర్లున్నట్టుంది
ఒంటి నిండా అచ్చరాల సుద్దలే .........
ఇప్పుడు
ప్రతి అక్షరంలోనూ అమ్మే కనిపిస్తుంది.
నన్నో అక్షరాల పుట్టని చేసిన
అమ్మకు అక్షరాన్నవ్వడం మినహా
మరేమివ్వగలను?

**ప్రశ్నలు:**

10. అమ్మ ముద్దులో ఏమి ముద్దర్లున్నాయి?
11. కవిని అక్షరాల పుట్టను చేసినది ఎవరు?
12. ప్రతి అక్షరంలో ఎవరు కనిపిస్తున్నారు?
13. పై గేయం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

**కింది అపరిచిత పద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4×1=4 మా ॥**

అన్నదానమునకు అధిక దానము లేదు
కన్న వారి కంటె ఘనులు లేరు
ఎన్న గురుని కంటె నెక్కువ లేరయా!
విశ్వదాభిరామ! వినుర వేమ!

**ప్రశ్నలు:**

14. దానాలలో గొప్ప దానం ఏది?
15. ఎవరి కంటె ఘనులు లేరు?
16. ఈ పద్యానికి మకుటం ఏది?
17. పై పద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

[ Turn Over

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత : (36 మార్కులు)

కింది లఘు ప్రశ్నలకు 4 లేక 5 వాక్యాలలో జవాబులు రాయండి. 2×2=4 మా

18. ఆత్మానందుడు రాజుకు రక్షాబంధం ఎందుకు కట్టాడు?

19. ఎన్నడుం జూడమమ్మ యిటువంటి శిశువూ .... అని చిన్ని శిశువు గురించి చెప్పిన క్ష గురించి రాయండి.

కింది వ్యాసరూప ప్రశ్నలకు 8 లేక 10 వాక్యాలల్లో జవాబులు రాయండి. 4×8=32 మా

20. అక్షర జ్ఞానం అందించిన ఆది గురువు అమ్మ. ఆమెను గౌరవిస్తూ, అక్షరం యొక్క గొప్పతనా తెలియజేసే "అక్షరం" గేయం పాఠ్య సారాంశం రాయండి.

(లేదా)

చిన్న పిల్లల చేష్టల గురించి మీ సొంత మాటల్లో రాయండి.

21. మఱ్ఱి చెట్టు తనకు - గ్రామానికి ఉన్న సంబంధాన్ని చెప్పిన విధానాన్ని మీ సొంత మాట రాయండి.

(లేదా)

మాయా కంబళిని రాజు మొదట ఎందుకు కావాలనుకున్నాడు? తర్వాత ఎందుకు తిరి ఇచ్చేశాడు?

22. 'మత సామరస్యానికి ప్రతీక రొట్టెల పండుగ' ఎందుకో రాయండి.

(లేదా)

కోటప్పకొండ తిరునాళ్ళ గురించి రాయండి.

23. మానవుల వలె చెట్లు / పక్షులు / జంతువులు మాట్లాడ గలిగితే ఎలా ఉంటుందో మీ మాటల్లో వివరించండి.

(లేదా)

మీకు తెలిసిన కథను గురించి మీ సొంత మాటల్లో వివరిస్తూ రాయండి.

07 T (B)

# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2021 - 2022
## ప్రథమ భాష - తెలుగు
## పార్టు - బి

తరగతి : 7 ] (గరిష్ఠమార్కులు: 20) [ సమయం : 30 ని॥లు

| విద్యా ప్రమాణాలు | అవగాహన - ప్రతిస్పందన | వ్యక్తీకరణ - సృజనాత్మకత | భాషాంశాలు | మొత్తం | గ్రేడు |
|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1 - 17 | 18 - 23 | 24 - 43 | | |
| కేటాయించిన మార్కులు | 24 | 36 | 20 | 80 | |
| పొందిన మార్కులు | | | | | |

విద్యార్థి పేరు : ........................................................................ క్రమ సంఖ్య : ................................

విద్యార్థులకు సూచనలు :

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానములు బ్రాకెట్లలో గుర్తించండి.
2. (పార్ట్-బి) కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నపత్రం నందే రాసి (పార్ట్-ఎ) సమాధాన పత్రమునకు జతచేసి ఇవ్వవలెను.

**III. భాషాంశాలు : (20 మార్కులు)**

గీత గీసిన పదాలకు సరైన సమాధానాలు బ్రాకెట్లలో గుర్తించండి. 20 × 1 = 20

24. తల్లికి శిశువు సంరక్షణ ముఖ్యం. (అర్థాన్ని గుర్తించండి) [ ]

ఎ) యువకుడు బి) పసిబిడ్డ సి) వయోజనుడు డి) ముసలివాడు

25. ఒక శిల మీదగా దాటుతూ కాలుజారి లోయలోకి పడిపోయాడు. (అర్థాన్ని గుర్తించండి) [ ]

ఎ) రాయి బి) మట్టి సి) బురద డి) నది

26. శోభావతి పట్టణం యొక్క రాజు ఎంతో ఉత్తముడు. (సమానార్థక పదాలు గుర్తించండి) [ ]

ఎ) భూపాలుడు, నరేంద్రుడు బి) భూపాలుడు, నరుడు

సి) నరేంద్రుడు, రాక్షసుడు డి) రాక్షసుడు, రాజు

[ Turn Over

27. ఆమె శిరోజాలు పొడవుగా ఉన్నాయి. ఆ కేశాలు ఎంతో అందంగా మెరుస్తున్నాయి. (సమానార్థక పదాన్ని గుర్తించండి) [ ]
ఎ) పీచులు బి) కురులు సి) నారలు డి) దారాలు

28. మఱ్ఱి చెట్టు పైన పక్షులు గూళ్ళు కట్టుకొని నివసిస్తున్నాయి. (వ్యతిరేక పదాన్ని గుర్తించండి) [ ]
ఎ) లోపల బి) బయట సి) కింద డి) మీద

29. తన శాంతమే తనకు రక్ష. తన ..... తనకు శత్రువు (వ్యతిరేక పదాన్ని గుర్తించండి) [ ]
ఎ) పగ బి) సంతోషం సి) కోపం డి) నరకం

30. ఆమె ముఖము చందమామ వలె అందంగా ఉంటుంది. (వికృతిని గుర్తించండి) [ ]
ఎ) మొగము బి) మొగలి సి) ముఖ్యం డి) ముదుసలి

31. రాముని సత్తువ రాక్షసులను వణికించింది. (ప్రకృతి పదం గుర్తించండి) [ ]
ఎ) నీరసం బి) చేవ సి) బలం డి) సత్వము

32. పెద్దల ..... గౌరవించాలి. (విభక్తి ప్రత్యయం గుర్తించండి) [ ]
ఎ) ను బి) కై సి) తో డి) యొక్క

33. దేవుడిని భక్తి శ్రద్ధలతో పూజించాలి. (విభక్తి గుర్తించండి) [ ]
ఎ) తృతీయా బి) ద్వితీయా సి) చతుర్థీ డి) పంచమీ

34. మరునాడే వడ్రంగులను వెంటబెట్టుకొని వచ్చాడు. (కర్మను గుర్తించండి) [ ]
ఎ) మరునాడు బి) వచ్చాడు సి) వెంటబెట్టుకొని డి) వడ్రంగులను

35. భిక్షగాడు మాయాకంబళితో అదృశ్యమయ్యాడు. (కర్తను గుర్తించండి) [ ]
ఎ) మాయాకంబళి బి) అదృశ్యమయ్యాడు
సి) తో డి) భిక్షగాడు

36. రాముడు మంచి బాలుడు. భాషాభాగం గుర్తించండి. [ ]
ఎ) సర్వనామం బి) నామవాచకం సి) క్రియ డి) విశేషణం

37. కింది వానిలో క్రియను గుర్తించండి. [ ]
ఎ) వచ్చాడు బి) కృష్ణుడు
సి) పాఠశాల డి) నుండి

[ Contd... 3rd

38. 'పుట్టినిల్లు' పదాన్ని విడదీయండి. [ ]

ఎ) పుట్టి+నిల్లు బి) పుట్టి+యిల్లు సి) పుట్టిన+ఇల్లు డి) పుట్టిని+ల్లు

39. ఏమి+ఏమి – సంధి పదాన్ని కలపండి [ ]

ఎ) ఏఏమి బి) ఏమేమి

సి) ఏమంటివి డి) ఏమిటి

40. అమ్మ ప్రేమ – విగ్రహవాక్యం గుర్తించండి [ ]

ఎ) అమ్మకి ప్రేమ బి) అమ్మ యొక్క ప్రేమ

సి) అమ్మతో ప్రేమ డి) అమ్మ వంటి ప్రేమ

41. వేషమును, భూషణమును – సమాస పదం గుర్తించండి. [ ]

ఎ) భూషలు, వేషములు బి) వేష, భూషలు

సి) వేషభూషణములు డి) భూషవేషములు

42. ఏకాగ్రత: (సొంత వాక్యం రాయండి).

_______________________________________________

43. కాలక్షేపం: (సొంత వాక్యం రాయండి).

_______________________________________________